ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.31.03.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వాన్ గార్డ్ సంస్థ దేశంలోనే మొట్టమొదటి గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.
2. తెలంగాణ నుంచి పిలిప్పిన్స్ కు బియ్యం ఎగుమతులు ప్రారంభమయ్యాయి.
3. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశపెట్టిన ఏకీకృత పింఛను పథకం రేపటి నుంచి అమలులోకి వస్తుంది.
4. ఈదుల్ ఫితర్ పండుగను తెలంగాణ వ్యాప్తంగా ముస్లీంలు ఆనందోత్సహాలతో జరుపుకున్నారు.
5. ఆవర్తనం ప్రభావం వల్ల తెలంగాణలోని పలు జిల్లాల్లో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

----------------------------

**VANGUARD**

వాన్ గార్డ్ సంస్థ దేశంలోనే మొట్టమొదటి గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వాన్ గార్డ్ ప్రతినిధులు ఈ రోజు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఈ కేంద్రం ద్వారా సుమారు 2 వేల 500 ఉద్యోగాలు లభిస్తాయి. ముఖ్యంగా కృత్రిమ మేధ,

డేటా సెంటర్లు, మొబైల్ ఇంజనీరింగ్ నిపుణులకు అవకాశాలు ఉంటాయి. హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలమైన వాతావరణ, నిపుణుల బృందం ఉందని కంపెనీ సీఈఓ తెలిపారు. గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ నగరం ముఖ్య కేంద్రంగా చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**DESK**

-------------------------

**RICE**

తెలంగాణ నుంచి పిలిప్పిన్స్ కు బియ్యం ఎగుమతులు ప్రారంభమయ్యాయి. ఆ దేశానికి ఎంటీయు 1010 రకం 8 లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు ఒప్పందం కుదిరింది. మొదటి విడత 12 వేల 500 టన్నుల బియ్యంతో ఈ రోజు ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ రేవు నుంచి నౌక బయలుదేరింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి షిప్ మెంట్ ను ప్రారంభించారు.

**DESK**

--------------------------

**PENSION SCHEME**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశపెట్టిన ఏకీకృత పింఛను పథకం యూపీఎస్ రేపటి నుంచి అమలులోకి వస్తుంది. జాతీయ పింఛన్ విదానం కింద కేంద్రం యూపీఎస్ ను ఒక ఐచ్ఛికంగా ప్రవేశపెట్టింది. ఈ పథకం విధివిధానాలను, అమలుతీరును పింఛను నిధి నియంత్రణ అభివృద్ధి సంస్థ PFRDA ఇటీవల నోటిఫై చేసింది. నిబంధనల ప్రకారం కేంద్ర ఉద్యోగులను మూడు గ్రూపులుగా

విభజించింది. 2025 ఏప్రిల్ 1 నాటికి సర్వీస్ లో ఉన్న వారిని మొదటి విభాగంలో, 2025 ఏప్రిల్ 1న గానీ ఆ తర్వాత గానీ కొత్తగా చేరే వారిని రెండవ విభాగంలో చేర్చారు. ఈ నెల 31న గానీ, ఇంతకు ముందు గానీ పదవీ విరమణ చేసే వారిని మూడో విభాగంలో చేర్చారు. ఈ పథకం వల్ల సుమారు 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రయోజనం పొందుతారు.

**NSD**

-----------------------------

**KISHAN REDDY**

అంకుర సంస్థలు, వ్యాపార సంస్థల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం యువతకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ లో వికసిత్ భారత్ ఎంటర్ ప్రేన్యూర్స్ నెట్వర్క్ కార్యాలయాన్ని కేంద్ర మంత్రి ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే జిల్లా స్థాయి, నియోజక వర్గ స్థాయి నుంచి యువత కొత్త వ్యాపార సంస్థలు, అంకుర్ సంస్థలు ఏర్పాటు చేయటానికి ముందుకు రావాలని కిషన్ రెడ్డి అన్నారు. వ్యాపార, అంకుర సంస్థలు ఏర్పాటు చేయాలనుకుసే వారికి వికసిత్ భారత్ ఎంటర్ ప్రేన్యూర్స్ నెట్వర్క్ పూర్తి స్థాయిలో సహాయం, మద్దతు ఇస్తుందనీ, అవసరమైన శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తుందనీ పేర్కొన్నారు.

**MSL**

----------------------------

**TGIIC**

హైదరాబాద్ కంచీ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని, కేంద్రీయ విశ్వ విద్యాలయానిది కాదని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయల సంస్థ స్పష్టం చేసింది. 21 సంవత్సరాల కిందట ఒక ప్రైవేట్ సంస్థకు కేటాయించిన ఈ భూమిని న్యాయపరమైన ప్రక్రియ ద్వారా ప్రభుత్వం తిరిగి పొందిందని తెలిపింది. సర్వే ప్రకారం ఈ భూమిలోని అంగుళం కూడా సెంట్రల్ యూనివర్సిటీది కాదని టీజీఐఐసీ స్పష్టం చేసింది. అభివృద్ధి కోసం కేటాయించిన ఈ భూమిలో చెరువులు లేవని, నూతన అభివృద్ధి ప్రణాళిక వల్ల సహజమైన గుట్టలకు ఎటువంటి హాని జరగదని తెలిపింది. కొంత మంది రాజకీయ నాయకులు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తూ తప్పుడు సమాచారాన్ని వ్యాపింప జేస్తున్నారని, భూమి అటవీ శాఖకు చెందిందని ప్రచారం చేస్తున్నారని మౌలిక సదుపాయల సంస్థ తెలిపింది. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇది ప్రభుత్వ భూమి అని, బఫెలో లేక్ లేదా పికాక్ లేక్ వంటి ఎటువంటి చెరువులు లేవని స్పష్టం చేసింది.

**DESK**

-----------------------------

**SIT**

తెలంగాణ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ కేసు ధర్యాప్తు కోసం ప్రత్యేక ధర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. డీజీపీ జితేందర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. సీఐడీ అదనపు డీజీ పర్యవేక్షణలో ధర్యాప్తు సాగుతుంది. ఐజీ రమేష్ తో పాటు ఎస్పీలు సింధు శర్మ, వెంకట లక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, డీఎస్పీ శంకర్ సిట్ లో ఉంటారు. పంజాగుట్ట, సైబరాబాద్, మియాపూర్ పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే

నమోదైన బెట్టింగ్ యాప్స్ కేసులను ప్రభుత్వం సిట్ పరిధిలోకి తీసుకొచ్చింది. 90 రోజుల్లోగా పూర్తిస్థాయి నివేదికను అందించాలని డీజీపీ ఆదేశించారు.

**DESK**

--------------------------

**పోస్టల్ బీమా**

తపాలా జీవిత బీమాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సిరిసిల్ల సబ్ డివిజన్ ఇన్ స్పెక్టర్ వేణు సూచించారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ తక్కువ ప్రీమియం, ఎక్కువ బోనస్ తో జీవిత, ప్రమాద, ఆరోగ్య బీమా పథకాలను తపాలా శాఖ అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు.

**-------- బైట్ - వేణు ----------**

**పీటీసీ/రాజన్న సిరిసిల్ల జిల్లా**

---------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి..

------------------

**EID**

తెలంగాణ వ్యాప్తంగా ఈరోజు ఈదుల్ ఫితర్ పండుగను సంప్రదాయబద్ధంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. రంజాన్ మాసంలో నెల రోజుల ఉపవాస

దీక్షల అనంతరం నిన్న సాయంత్రం నెలవంక కనిపించడంతో ఈ రోజు పండుగ జరుపుకున్నారు. పల్లెలు, పట్టణాల్లో ఉన్న మసీదులు, ఈద్గాలలో జరిగిన రంజాన్  ప్రత్యేక ప్రార్థనల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రధానంగా మక్కామసీద్, మీరాలం ఈద్గాల్లో ప్రార్థనలు జరిగాయి. పోలీసులు పలు చోట్ల వాహనాల రాకపోకలను మళ్లించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. నల్గొండలో జరిగిన రంజాన్ వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. వరంగల్ మండి బజార్ లో జరిగిన ప్రార్థనల్లో మంత్రి కొండా సురేఖ, ఖమ్మం గొల్లగూడెం ఈద్గాలో జరిగిన ప్రార్థనల్లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొన్నారు.

**MSL/PTC**

---------------------------

**TOLL**

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల టోల్ రుసుము తగ్గించాలని జాతీయ రహదారులు ప్రాధికార సంస్థ ఎన్ హెచ్ ఏ ఐ నిర్ణయించింది. తగ్గింపు ధరలు ఈ అర్థ రాత్రి నుంచి అమలులోకి వస్తాయి. 2026 మార్చి 31 వరకు ఈ తగ్గింపు వర్తిస్తుంది.

**DESK**

---------------------

**ADD TOLL**

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్, కేతేపల్లి మండలాల్లోని పంతంగి, కోర్లపహాడ్ టోల్ ప్లాజాల వద్ద, ఆంధ్రప్రదేశ్ లోని గూడూర్ టోల్ ప్లాజా వద్ద వాహనాలకు టోల్ రుసుము తగ్గింపు వర్తిస్తుంది. పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్లకు వన్ వే 15 రూపాయలు, రౌండ్ ట్రిప్ 30 రూపాయలు తగ్గుతుంది. అదనంగా అన్ని రకాల వాహనాలకు 24 గంటల్లో వెళ్లిన దారిలో తిరిగి వస్తే 25 శాతం రాయితీ లభిస్తుంది.

**PTC-NLG**

----------------------------------

**ORR**

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు టోల్ చార్జీలను పెంచారు. రేపటి నుంచి అవి అమలులోకి వస్తాయి. కార్లు, జీపులు, ఇతర తేలికపాటి వాహనాలకు కిలో మీటర్ 10 పైసలు పెరిగింది. ఇప్పటివరకు కిలో మీటర్ రెండు రూపాయల 34 పైసలు ఉండగా ఇప్పుడు రెండు రూపాయల 44 పైసలకు పెరిగింది.

**DESK**

---------------------------

**BANDI**

బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటేనని బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు పార్టీలు అవగాహనతో పని చేస్తున్నాయని అన్నారు.

**DESK**

----------------------------

**RAINS**

తెలంగాణలోని పలు జిల్లాల్లో భూ ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల మూడు రోజుల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షం కురవవచ్చునని పేర్కొంది. ఏప్రిల్ 2, 3 తేదీల్లో వర్షాల కారణంగా గరిష్ఠ ఉష్ణోగ్రత మూడు నుంచి నాలుగు డిగ్రీలు తగ్గవచ్చునని తెలిపింది. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజమాబాద్, కామారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, వికారాబాద్ తదితర జిల్లాల్లో వర్షం కురవచ్చునని వాతావరణ శాఖ తెలిపింది.

**DESK**

---------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 31st MAR, 2025**
**JNR:HR (Released at 16:03) PAGE NO: 01**

**EID:** Eid-ul-Fitr was celebrated with religious fervour and gaiety across Telangana. iThe festival marks the culmination of the fasting month of Ramzan. The faithfuls are offering Eid prayers in Eidgahs and grand mosques. In

Hyderabad, main Eid congregations were held at Mecca Masjid, and Meer Alam Edga. Elaborate security arrangements and traffic diversions have been made on the occasion. Govener Jishnu Dev Verma and Chief Minister Revanth Reddy have greeted the people on the occasion of Eid-ul-Fitr. At the Eid prayers held at Eidgah in Nalgonda, Minister Komatireddy Venkat Reddy participated, stating that the government is committed to the upliftment of Muslims and minorities. At the Mandi Bazar Eidgha in Warangal, Minister Konda Surekha attended the prayers, while in the Gollagudem Eidgah in Khammam, Minister Tummala Nageshwar Rao took part. Speaking on the occasion, he mentioned that the state government has introduced and is implementing several welfare schemes that transcend community and religious lines.(MSL/PTCs) 14

**SIT:** The Telangana government has constituted a Special Investigation Team (SIT) on the Betting Apps case. DGP Jitender issued orders to this effect. The SIT will take up the investigation under the supervision of the Additional DG of CID. The SIT team includes IG Ramesh along with SPs Sindhu Sharma, Venkatalakshmi, Additional SP Chandrakanth and DSP Shankar. Cases have already been registered in Panjagutta as well as in Cyberabad and Miyapur police stations regarding betting apps. The government has also transferred these cases to the SIT. The DGP directed the SIT to submit a complete report within 90 days.(DESK) 8

**ORR:**Toll charges on Hyderabad Outer Ring Road have been increased. The increased charges will come into effect from tomorrow (April 1). Car, jeep and light vehicles have been increased by Rs.10 paise per kilometer. As a result, this charge has been increased from Rs.2.34 to Rs. increased to 2.44. For mini bus and LCVs, the fare has been increased from Rs.3.77 to Rs.3.94 per kilometer. For 2 axle buses, the fare has been increased from Rs.6.69 to Rs.7 per km. For heavy

vehicles Rs./km. Increased from Rs.15.09 to Rs.15.78. IRB Infra on ORR 6. (DESK) 8



**TGIIC:** The Telangana State Industrial Infrastructure Corporation (TGIIC) has clarified that the 400-acre land in Kanch Gachibowli, Hyderabad, belongs to the government and not to the Central University. TGIIC stated that the government reclaimed this land through legal proceedings, which was previously allotted to a private company 21 years ago. According to a survey, not a single inch of the land belongs to the Central University. TGIIC further confirmed that there are no lakes on the land designated for development, and the new development plans will not harm any natural rock formations. It accused certain political leaders of misleading students and spreading false information, including claims that the land is forest property. The corporation emphasized that the 400 acres are recorded as government land in revenue records, and no lakes, such as Buffalo Lake or Peacock Lake, exist in the area.(DESK) 12

**KISHAN REDDY:** Union Coal Mines Minister G Kishan Reddy today called upon youth especially from Districts and rural areas to come up with their startups and enterprises. Speaking after inaugurating the office of Vikasit Bharat Entrepreneurs Network office in Hyderabad, the Minister said, the Central Government under the leadership of Prime Minister Narendra Modi is encouraging the youth to have their own enterprises and startups so that they provide more and more employment opportunities to make the country a developed one by 2047. Reddy added that the organisations like Viksit Bharat Entrepreneurs Network are providing youth all necessary help, training, awareness and handholding for starting their own enterprises. The minister exuded confidence that youth will be benefitted by such efforts. (**BYTE-URDU)**(MSL) 11